మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

హాట్‌లైన్ రాజకీయాల కోసం బాబు మౌనం

సీమకు హక్కు ఉంది.. నీటిని ఎత్తిపోస్తే అభ్యంతరమెందుకు?

రాయలసీమ లిఫ్ట్‌పై వైయస్ జగన్ సూటి ప్రశ్న

- పథకం ఆవశ్యకతను చెప్పాల్సిన చంద్రబాబుకు మౌనమెందుకు?
- అవే కృష్ణా జలాలు, అవే కేటాయింపులు.. సీమ అదనంగా అడిగిందేమిటి?
- కొత్త కాల్వలు లేవు.. అదనపు రిజర్వాయర్లు లేవు.. కొత్త ఆయకట్టూ లేదు
- పోతిరెడ్డిపాడు నుంచి పూర్తిస్థాయిలో 44 వేల క్యూసెక్కులు పారాలంటే శ్రీశైలంలో 880 అడుగులకు పైగా నీటిమట్టం ఉండాలి
- 854 అడుగుల దిగువన పోతిరెడ్డిపాడు ద్వారా నీరు తీసుకోలేని పరిస్థితి
- ఎగువ నుంచి తగ్గుతున్న ప్రవాహాలు.. వచ్చిన నీటినీ విద్యుదుత్పత్తికి దిగువకు వదిలేస్తున్నారన్న జగన్
- తెలంగాణ పథకాల తరలింపు సామర్థ్యం రోజుకు దాదాపు 3 టీఎంసీలు
- నీటిమట్టం తగ్గినప్పుడు ఎత్తిపోసేది అదే పోతిరెడ్డిపాడు కాల్వలోకే
- పాత జలాశయాలు నింపి సీమ గొంతు తడిపేందుకే ఎత్తిపోతల 'బీమా'
- దాదాపు పూర్తయిన పనులను చంద్రబాబు అధికారంలోకి రాగానే ఆపేశారంటూ ధ్వజం



తాడేపల్లి: శ్రీశైలంలో నీళ్లున్నాయి.. ఆ నీటిలో రాయలసీమ ప్రాజెక్టులకు కేటాయింపులూ ఉన్నాయి.. కానీ జలాశయంలో నీటిమట్టం పడిపోతే పోతిరెడ్డిపాడు నుంచి ఆ నీటిని తీసుకోలేరు. అప్పుడు కాగితంపై ఉన్న కేటాయింపు సీమ పల్లెల దాహం ఎలా తీరుస్తుంది? రైతు పొలానికి తడి ఎలా అందిస్తుంది? రాయలసీమ ఎత్తిపోతల పథకంపై తెలంగాణలో పార్టీల మధ్య సాగుతున్న మాటల యుద్ధానికి వైయస్ జగన్ ఈ ప్రశ్నతో సమాధానమిచ్చారు. నీటిమట్టం తగ్గిన రోజుల్లోనూ సీమ తన వాటాను వాడుకునేందుకు ఈ పథకం ఒక 'ఇన్సూరెన్స్' అని వివరించారు. ఆ అవసరాన్ని గట్టిగా చెప్పాల్సిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. ఈ మేరకు వైయస్ జగన్ ట్వీట్ చేశారు. ట్వీట్లో ఆయన ఏమన్నారంటే..

- మిగతా 2లో